తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, మే 29, 2025 | సంపుటి-1 సంచిక-168 పేజీలు-9
The Largest Readers Local Digital Daily


# స్వయం ఉపాధి కల్పనే లక్ష్యం



**రాజీవ్ యువ వికాసం లబ్దిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు**

- మొదటగా రూ. 50 వేలు, రూ. లక్షలోపు కేటగిరీల వారికి అందజేత
- లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి ఆర్థిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ
- కలెక్టర్లతో వీసీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి

5




# ఖల్‌నాయక్‌లపై కలెక్టర్ చర్యలేవి?

- శెట్టికుంటలో ఆగని నిర్మాణాలు
- ఆగడాలకు అడ్డుకట్ట పడేనా ?
- సర్వే నంబర్ 947లో కొనసాగుతున్న నిర్మాణాలు
- అమ్మకానికి పెడుతున్న అక్రమ కట్టడాలు
- అక్రమార్కులకు రెవెన్యూ అండాదండలు
- మామూళ్ళ మత్తులో యంత్రాంగం
- మరో 60 ప్లాట్లలో నిర్మాణాలకు స్కెచ్ ?

వివరాలు 2లో

పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ ప్రాంతం కబ్జాదారులు... ఖల్‌నాయక్‌లకు అడ్డాగా మారింది. ప్రతిరోజు ఏదో ఒక రూపంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాలాను ఆక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు... అక్రమాలకు, కబ్జాకోరులకు జేబులు నింపే కల్పతరువుగా అమీన్‌పూర్ భూములు మారాయి. యథేచ్ఛగా, దర్జాగా సర్కారు భూములను కాజేస్తుంటే జిల్లా యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తుంది..తీవ్రస్థాయిలో పత్రికల్లో పతాక శీర్షికన కథనాలు వచ్చినప్పుడు తూతూ మంత్రంగా ఆదేశాలు జారీ చేయడం.. స్థానిక రెవెన్యూ అధికారులు జేసీబీలతో హంగామా సృష్టించి అక్రమ నిర్మాణాల పిట్టగోడలు కూల్చివేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ తీవ్రస్థాయిలో స్పందించిన దాఖలాలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి..నిద్రావస్థలో జిల్లా పాలనా యంత్రాంగం ఉండగా అక్రమార్కులు మాత్రం తమపని తాము చేసుకుపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు..



(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



## లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ తయారు చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేదు
- ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి
- వర్షాల దృశ్య అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

2

## రాష్ట్రానికే ఆదర్శంగా రుద్రారం పాఠశాల

- రూ. 16 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నూతన భవనం, మౌలిక వసతులు
- కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్య
- పటాన్‌చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

9

## అందుబాటులో ఎరువులు, విత్తనాలు

- రైతులకు పరుగుమందులు అందేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

7



- స్కై వారియర్స్ గా గుర్తించడం సంతోషదాయకం
- డ్రోన్ శిక్షణతో ఉపాధి మార్గాలు..
- మహిళలు స్కై వారియర్స్‌గా ఎదుగుతున్నారు
- మహిళా శక్తికి ప్రధాని గుర్తింపు
- మాన్ కీ బాత్'లో సంగారెడ్డి మహిళల ప్రస్తావన
- డ్రోన్ శిక్షణతో 20 వేల వరకు ఆదాయం పొందే అవకాశం
- స్కై వారియర్స్‌గా వెలుగొందుతున్న సంగారెడ్డి మహిళలు
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఫలితం
- జిల్లాలో 52 మంది స్కై వారియర్స్
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



# మోడీ కితాబ్ ఉత్సాహాన్నిచ్చింది

**సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (సిరి న్యూస్) :** కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఇందిరా మహిళా శక్తి అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లా మహిళలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో జిల్లా మహిళలను స్కై వారియర్స్ గుర్తించడం చాలా ప్రోత్సాహంగా ఉందన్నారు. ప్రధానమంత్రి ఉపన్యాసంలో సంగారెడ్డి జిల్లా మహిళల గురించి స్కై వారియర్ గా అభివర్ణించడం చాలా గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 33 మంది మహిళలలు డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోగా అందులో 28 మంది మహిళలు డ్రైవింగ్ శిక్షణకు అర్హత సాధించారన్నారు. అర్హత సాధించిన డ్రైవింగ్ మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎయిర్ పోర్టులో, కంపెనీలలో, సర్వీస్ టాక్సీలలో, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామీణ మహిళ అభివృద్ధి సంస్థను ఆదేశించారు. మహిళా సమాఖ్య సభ్యులు విద్యార్థులకు పాఠశాల తెరవక ముందే ఏకరూప దుస్తుల అందించాలని, ఏకరూప దుస్తుల కోసం క్లాత్ రెడీగా ఉందన్నారు. నమో దీదీ డ్రోన్ పథకం ద్వారా డ్రోన్ ట్రైనింగ్ పూర్తిచేసిన 52 మందినీ స్కై వారియర్స్ గుర్తించబడి అనేక ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. డ్రోన్ శిక్షణ పొందిన మహిళలకు మహిళ గ్రూపుల్లో సబ్సిడీపైన డ్రోన్ అందించే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ శిక్షణ పొందిన మహిళలు ఎకరానికి రూ. 500లు పొందుతున్నారని, ఒక ఎకరం మందులు పిచికారి చేయడానికి అత్యల్పంగా పది నిమిషాల సమయం మాత్రమే పడుతుందని, డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయడంతో సమయము, డబ్బు, నీరు, ఆదా అవుతాయని, డ్రోన్ శిక్షణ పొందిన మహిళలకు నెలకు దాదాపు పదివేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పీడీ, డీఆర్‌డీఏ జ్యోతి, అదనపు డీఆర్‌డీఏ జంగారెడ్డి, అధికారులు, సిబ్బంది, ఎస్ హెచ్ జీ గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.







# జిల్లాలో ఇంటెన్సివ్ టీబీ క్యాంపెయిన్ సర్వే

**సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (సిరి న్యూస్) :** ప్రధాన మంత్రి టీబీ ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలో ఇంటెన్సివ్ టీబీ క్యాంపెయిన్ సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిని డాక్టర్ గాయత్రి దేవి కంది పీహెచ్‌సీలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ జి. గాయత్రీ దేవి మాట్లాడుతూ... క్షయవ్యాధికి గురికావడానికి అవకాశాలు ఉన్న ముధుమేహం, క్యాన్సర్, రక్తపోటు, గతంలో టీబీ వ్యాధికి గురైనవారు, 60 సంవత్సరాల వయసు పైబడినవారు, ప్యాక్టరీలలో పనిచేసేవారు. 5.గనం, మద్యపానం చేసేవారు పరీక్షలు చేసుకోవాలని సూచించారు. వీరితో పాటు క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చాతి ఎక్స్ రే చేయటం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే వారికి క్షయ వ్యాధి మందులు ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఇస్తారని తెలియజేశారు. క్షయ వ్యాధి రోగుల ఖాతాలో ప్రతినెల 1000 రూపాయలు చొప్పున (ఆరు నెలలు జను చేస్తారని వివరించారు. ఈ డబ్బులను పోషహార నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది జిల్లాలోని అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (పీహెచ్సీ) ఉన్న గ్రామాలలో పర్యటిస్తారని సహకరించాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిని డాక్టర్ జి గాయత్రీ దేవి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారని డాక్టర్ సీహెచ్. అరుణ కుమారి, డాక్టర్ శశాంక్ దేశ్పాండే డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ స్నేహ శుక్ల, పీహెచ్సీ డాక్టర్ సాయి శంకర్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి


- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ తయారు చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేదు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (సిరి న్యూస్):** జిల్లాలో వివిధ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై అదనపు కలెక్టర్లు, గృహ నిర్మాణ, నీటిపారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులతో బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ.... రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తిచే యాలని, ఈ పథకం అర్హత గల వారిని ఎంపిక చేయాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే నేపథ్యంలో జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, నిజాయితీగా నిర్వహించాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల లిస్ట్ ఫైనల్ చేసి బ్యాంకర్లకు పంపిణీ చేసి, బ్యాంకర్ల నుంచి అధికారులు లిస్ట్ తీసుకోవాలన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మాట్లాడుతూ... అర్హత గల పేదలందరికీ రెండో విడత ఇందిరమ్మ ఇల్లు అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఎలాంటి ఇసుక కొరత లేదని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుకనందిస్తున్నామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితా త్వరితగతిన అందించాలని అధికారుల ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణలు ఎంతవరకు వచ్చాయి ? రెండో విడతలు ఎంతమంది అర్హత సాధించారు. జిల్లావ్యాప్తంగా ఇంకెన్ని అవసరమవుతాయి? అని జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగానే ఋతుపవనాలు రావడం వల్ల వర్షాలతో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలని, వర్షాల వల్ల త్రాగునీరు విద్యుత్ లాంటి సమస్యలు రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో రెవెన్యూ, గృహ నిర్మాణ, నీటిపారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులు, పాల్గొన్నారు.



# బొల్లారంలో యథేచ్ఛగా వాయు కాలుష్యం

**జిన్నారం, మే 28 (సిరి న్యూస్) :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో రోజురోజుకు వాయు కాలుష్యం పెరుగుతున్నాపీసీబీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడంతో లేదని స్థానికులు వాపోతున్నారు.. మహిళలు చిన్నపిల్లలపై వాయు కాలుష్యపు వల్ల సమస్యలు వాటిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు...




# ఖల్‌నాయక్‌లపై కలెక్టర్ చర్యలేవి?

- శెట్టికుంటలో ఆగని నిర్మాణాలు
- ఆగడాలకు అడ్డుకట్ట పడేనా ?
- సర్వే నంబర్ 947లో కొనసాగుతున్న నిర్మాణాలు
- అమ్మకానికి పెడుతున్న అక్రమ కట్టడాలు
- అక్రమార్కులకు రెవెన్యూ అండాదండలు
- మామూళ్ళ మత్తులో యంత్రాంగం
- మరో 60 ప్లాట్లలో నిర్మాణాలకు స్కెచ్ ?

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని శెట్టి కుంటలో అక్రమంగా నిర్మాణాలు పూర్తి చేస్తున్నా స్థానిక రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. సర్వే నంబర్ 947లోని శెట్టికుంటను అక్రమార్కులు ఆక్రమించి భవనాలు నిర్మిస్తూ అందినకాడికి అమ్ముకుంటూ జేబులు నింపు కుంటున్నారు. పదేళ్ళ క్రితమే శెట్టికుంట భాగోతం వెలుగులోకి వచ్చినప్పటికీ ఆ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు అక్రమార్కులకు ప్రోత్సాహం అందిస్తున్నారనే విమర్శలున్నాయి. సర్వే నంబర్ 947 లోని శెట్టికుంటను ఆక్రమించి 2013 లో వెంచర్ ప్రారంభించిన విషయం తెలిసిందే. అక్కడ ఏర్పాటైన వెంచర్ పూర్తిగా అక్రమమని అప్పటి సంగారెడ్డి ఆర్డీఓ 2015 లో దాదాపు 60 నిర్మాణాలను నేలమట్టం చేశారు. కానీ అప్పటి నుండి ఈ పదేళ్లలో అదే అక్రమ వెంచర్‌లో దాదాపు 200 నిర్మాణాలు పూర్తయ్యాయి. శెట్టికుంట వాటర్ బాడీని పూర్తిగా ఆక్రమించి వేసిన సదరు వెంచర్‌లో నేటికీ నిర్మాణాలు కొనసాగుతున్నా మున్సిపల్ , రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం వారి డొల్లతనానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## ఫిర్యాదులన్నీ బుట్టదాఖలే...

శెట్టికుంటలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు పలుమార్లు మున్సిపల్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న పాపానపోలేదు. ఫిర్యాదు చేసిన దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తూ చేతులు తడుపుకుంటు న్నారనే తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చిన వెంటనే సదరు అక్రమా ర్కులకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమాచారం చేరవేస్తూ అందినకాడికి జేబులు నింపుకుంటున్నారనే విమర్శలున్నాయి. ఒకవేళ ఉన్నతాధికారులు, ప్రజల నుండి ఒత్తడి వస్తే నామ్‌కేవా స్తేగా జేబీలు, సిబ్బందితో హడావుడి చేసి నిర్మాణాల పిట్టగోడలు మాత్రమే కూల్చివేసి చర్యలు తీసుకుంటున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారం అక్రమార్కులకు అలవాటుగా మారిపోయిందనే ప్రచారం సాగుతోంది. సర్వే నంబర్ 947లో నిర్మాణాలు అక్రమాలని తెలిసినా చర్యలు తీసుకోక పోవడానికి జిల్లా స్థాయి అధికారుల నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు అమ్యామ్యాలు అందుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

## మరో 60 ప్లాట్లకు ఎసరు..?

సర్వే నంబర్ 947లో పదేళ్ళ క్రితం వెంచర్‌ను ఏర్పాటు చేయగా అందులో ప్లాట్లను పలువురు కొనుగోలు చేశారు. తీరా ఆ వెంచర్ అక్రమమైందని తేలడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టలేదు. ఇలా సుమారు 60 ప్లాట్లను ఓ రియల్టర్ లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసినట్లు తెలిసింది. గత సంవత్సరం సుమారు 40 ప్లాట్ల వరకు రిజిస్ట్రేషన్లు కూడా జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. మరో 20 ప్లాట్ల వరకు అగ్రిమెంట్లు చేసుకున్నట్లు తెలిసింది. లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసిన ప్లాట్లలో నిర్మాణాలు చేపట్టి అమ్మకాలు చేయాలనే కుట్ర కొనసాగుతుందని విశ్వసనీయ సమాచారం. ఇందుకు రెవెన్యూ, మున్సిపల్ అధికారుల అండదండలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.



## జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారా?

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని శెట్టికుంటలో అక్రమంగా నిర్మాణాలు చేస్తూ అమాయకులకు అమ్ముకుంటూ దండుకుంటున్న అక్రమార్కులపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు చర్యలు తీసుకుంటారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఆర్డీవో శెట్టికుంటలో వెంచర్ అక్రమమని నిర్ధారించి కూల్చివేతలు చేప ట్టినా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకుండి పోయారు. ప్రస్తుతం యథే చ్ఛగా నిర్మాణాలు చేపడుతూ జేబులు నింపుకుంటున్న అక్రమార్కులపై, ఇందుకు పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తున్న అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## చర్యలు తీసుకుంటాం... అమీన్‌పూర్ తహసీల్దార్ వై. వెంకటేశ్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ **947** లోని శెట్టి కుంట ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెంకటేశ్ తెలిపారు. బుధవారం సిరి దినపత్రికలో వచ్చిన శెట్టికుంటను మింగిన ఖల్‌నాయకులు అనే కథనానికి ఆయన స్పందించారు. శెట్టి కుంటని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసిన విషయం తెలిసిందని వెంటనే మున్సిపల్ అధికారుల సమన్వయంతో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభిస్తామని చెప్పారు. ఇటీవలే అమీన్‌పూర్ తహసీల్దార్‌గా చార్జ్ తీసుకున్నానని శెట్టికుంట సర్వే నంబర్ **947** విషయంలో ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. గతంలో కూల్చిన నిర్మాణాలను కూడా పూర్తి చేశారనే కంప్లైట్స్ ఉన్నాయని, వెంటనే వాటిని తొలగిస్తామని అన్నారు. శెట్టికుంట ఆక్రమణలలో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సహజ వనరులు, చెరువులు, కుంటలు వాటి పరివాహక ప్రాంతాలను కాపాడడానికి రెవెన్యూ శాఖ తన వంతు భాధ్యతను నెరవేరుస్తుందన్నారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖ సమన్వయంతో శెట్టి కుంటలో నిర్మించిన నిర్మాణాలను తొలగించడంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# స్పైక్ మాకే 10వ అంతర్జాతీయ సదస్సు

- ఐఐటీ హైదరాబాద్‌లో హోజాగిరి ప్రదర్శన
- సాంప్రదాయ నృత్య రూపం దేబాసిస్ రియాంగ్



సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (సిరి న్యూస్) : ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన స్పైక్ మాకే 10వ అంతర్జాతీయ సదస్సులో 3వ రోజు, రియాంగ్ (బ్రూ) కమ్యూనిటీకి చెందిన దేబాసిస్ రియాంగ్, అతని బృందం త్రిపుర సాంప్రదాయ నృత్య రూపం అయిన హోజాగిరి ప్రదర్శనతో భారతదేశ సాంస్కృతిక ప్రకృతి దృశ్యం మరింత స్పష్టంగా కనిపించింది. దాని చక్కదనం, విన్యాస నైపుణ్యం, అద్భుతమైన సమతుల్యతకు ప్రసిద్ధి చెందిన ఈ నృత్యం, మంచి పంట కోసం లక్ష్మీ దేవి అవతారంగా నమ్మే వరి దేవత మైనోహ్మాను పూజించడానికి ఝుమ్ సాగు ఆచారాలలో భాగంగా ప్రదర్శించబడుతుంది. మనుగడకు అవసరమైన అగ్ని, నీరు, ఆహారం, నేల, గాలిని నృత్యం ఎలా సంగ్రహించిందో ప్రదర్శకులు పంచుకున్నారు -ప్రతి ఒక్కటి ప్రదర్శనలో ప్రతీకాత్మకంగా ప్రాతినిధ్యం వహిస్తుంది. వీటిలో ప్లేట్లు, దియాలు (ఆహారం మరియు అగ్నిని సూచిస్తాయి), కుండలు (నీరు, నేలను సూచిస్తాయి), గాలిని సూచించే వేణువు, ఇది జీవన శ్వాస. ముఖ్యంగా, మొదటి రోజు ప్రారంభోపన్యాసంలో, గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జీ, స్పైక్ మాకే తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తన సొంత రాష్ట్రం త్రిపురలో లోతుగా పాతుకుపోయిన కళారూపమైన హోజాగిరిని కన్వెన్షన్ లైన్‌వలో చేర్చడం పట్ల గర్వం, ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్పైక్ మాకే యొక్క 10వ అంతర్జాతీయ సమావేశం భారత దేశ వైవిధ్యభరితమైన సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకుంటున్నందున, ముఖ్యంగా గవర్నర్‌గా తన పదవీకాలంలో దీనిని వ్యక్తిగత ప్రాముఖ్యత కలిగిన క్షణంగా ఆయన అభివర్ణించారు. అనురాధ ప్రసాద్ జీ (మేనేజింగ్ ట్రస్టీ, డాక్టర్ రెడ్డి ఫౌండేషన్), ప్రొఫెసర్ అర్ ఎం.తివారీ నేషనల్ చైర్‌పర్సన్-స్పైక్ మాకే మరియు ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి బృందాన్ని హృదయపూర్వకంగా అభినందించడంతో ప్రదర్శన ముగిసింది. ఈ ప్రదర్శన భారతదేశ వైవిధ్యభరితమైన, లోతైన సాంస్కృతిక సంప్రదాయాలను యువత నిశ్చితార్థం, అనుభవపూర్వక అభ్యాసంలో ముందంజలోనికి తీసుకురావాలనే స్పైక్ మాకే లక్ష్యాన్ని ప్రతిబింబించింది.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (సిరి న్యూస్) : సంగారెడ్డి పట్టణంలోని వివాహ వేడుకల్లో, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మాన్సన్ పల్లి మాజీ సర్పంచ్ అనిత నర్సింలు కూతురు నూతన వాస్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లేపల్లిలో ఇటీవల వివాహం అయిన నూతన వధూవరులు దత్త సాయి ,స్రవంతి లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ఆశీర్వదించారు. సంగారెడ్డిలో మారేపల్లి బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అంజిరెడ్డి కూతురి నూతన వాస్రాలంకరణ సందర్భంగా అయన గృహంలో ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు, శ్రీధర్ రెడ్డి, రామచంద్రయ్య, రుక్మిద్దీన్, గోవర్ధన్ రెడ్డి, శ్యామ్ రావు, గోపాల్ రెడ్డి సత్యానందం, ఆర్ వెంకటేశ్వర్లు, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, అర్జున్ నాయక్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.





## ఎంఆర్ఎఫ్ ఎన్నికల్లో పులిగర్జించింది

- పులిగుర్తు 139 ఓట్ల మెజార్టీతో గెలుపు
- కార్మికుల హక్కులపై పోరాడుతా
- కేపీఎస్ వ్యవస్థాపకులు కొత్తగొల్ల చంద్రశేఖర్

సదాశివపేట, మే 28 (సిరి న్యూస్) : ఎంఆర్ఎఫ్ యూనియన్ ఎన్నికలు బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగాయి. సాయంత్రం ఓట్ల లెక్కింపులో కేపీఎస్ పులిగుర్తు 139 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈఎన్నికల్లో కెపిఎస్ కు 584 ఓట్లు, చుక్క గుర్తు కు 445 ఓట్లు, బిఎంఎస్ కు 382 ఓట్లు, బి. ప్రకాష్ కు 164 ఓట్లు రావడం జరిగింది. ఈ సందర్భంగా కెపిఎస్ అభ్యర్థి కొత్త గొల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ 9 కార్మిక సంఘాలు ఏకమైన కూడా విజయం న్యాయం వైపే రావడం జరిగిందన్నారు. తనను ఓడించడానికి 9 కార్మిక సంఘాలతో పాటు ఎంఆర్ఎఫ్ ఫ్యాక్టరీ యాజమాన్యం కూడా కుట్ర పన్నిందన్నా రు. అయినా కూడా ఎంఆర్ఎఫ్ కార్మికులు తన పైన నమ్మకం పెట్టుకొని యూనియన్ ఎన్నికల్లో గెలిపించడం జరిగిందన్నారు. కార్మికులకు కంపెనీ నుండి రావాల్సిన ప్రయోజనాలన్నీ వచ్చేంతవరకు మరియు హక్కులపై పోరాడుతానన్నారు.



కార్మికుల నమ్మకంవమ్ము చేయబోను అన్నారు. ఎంఆర్ఎఫ్ ఎన్నికల్లో పులి గర్జించిందన్నారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ ఎంఆర్ఎఫ్ ఫ్యాక్టరీ నుండి సదాశివపేటలోని వీధి వీధిన నిర్వహించారు.

## విద్యాపీఠంలో సరస్వతి తీర్థ మహోత్సవం

- 11సంవత్సరాలుగా విద్యాపీఠం పుష్కరస్నాన కార్యక్రమాలు

సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (సిరి న్యూస్): సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో సరస్వతి తీర్థ మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. బద్రీనాథ్ సమీపంలోని మన ప్రాంతంలో ఉన్న సరస్వతీ నది పుష్కర తీర్థాన్ని భక్తులకు సంరక్షణ చేశారు. విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ... గత 11 సంవత్సరాల నుంచి విద్యాపీఠం పుష్కర స్నాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని చెప్పారు. ఈనెల 16వ తేదీన బద్రీనాథ్ సమీపంలోని మానా ప్రాంతంలో ఉన్న సరస్వతీ నదిలో పుష్కర స్నాన కార్యక్రమాన్ని 339 భక్తులతో నిర్వహించినట్లు చెప్పారు. చవితి విద్యా అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున పుష్కర స్నాన కార్యక్రమాన్ని ఆచరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కల్పనే లక్ష్యం

**రాజీవ్ యువ వికాసం లబ్దిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు**

- **మొదటగా రూ. 50 వేలు, రూ. లక్షలోపు కేటగిరీల వారికి అందజేత**
- **లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి ఆర్ధిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ**
- **కలెక్టర్లతో వీసీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (సిరి న్యూస్) :** యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్షలోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్దిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజారీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్దిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూపాయల లోపు కేటగిరీకి చెందిన సుమారు లక్ష మంది లబ్దిదారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పైచిలుకు మంది లబ్దిదారులకు మంజూరీలు తెలుపడం జరుగుతుందని వివరించారు. ఐదు విడతలలో ఐదు లక్షల మంది లబ్దిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 6260 కోట్ల రూపాయలను, బ్యాంకు లింకేజీ కింద 1667 కోట్ల రూపాయలను కలుపుకుని సుమారు 8 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా యూనిట్లను స్థాపించుకుని ఆర్ధిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లబ్ధిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. మంజూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం వాటి పనితీరు, నిర్వహణ తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెచ్చించే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒక ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఎక్కువ సంఖ్యలో స్థాపించినట్లైతే లబ్ధిదారుల మధ్య పోటీ విపరీతంగా నెలకొనే అవకాశం ఉన్నందున వేర్వేరు యూనిట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ వంటి వాటికి ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్రాంతి వల్లూరు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామాచారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, మైనారిటీ సంక్షేమ అధికారి దేవుజా,లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.








# పొంగిపొర్లిన ప్యాలవరం వాగు

- **ఇబ్బందులు పడ్డ గ్రామస్తులు, కూలీలు**
- **బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా..**
- **పట్టించుకునే నాథుడేడి**

**ఝరాసంగం, మే 28 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని బోరెగావ్, బొప్పన్ పల్లి, ప్యాలవరం గ్రామాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షంకురిసింది.మండల పరిధిలోని ప్యాలవరం వాగు భారీవర్షానికి వరదతో పొంగిపొర్లింది.. దీంతో గ్రామానికి వెళ్ళిన కూలీలు వాగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైన పనులు ప్రారంభించకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షపు నీరు ఈ వాగు ద్వారా జీర్లపల్లి చెరువులోకి చేరడంతో సగభాగం చెరువు నిండుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు... ఇప్పటికైనా అటు ప్రభుత్వం, ఇటు సంబంధిత శాఖ అధికారులు స్పందించి బ్రిడ్జిని నిర్మించి, సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

# వర్షాల సమయంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

- **ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా**
- **బీఆర్ఎస్ యువ నేత ఐలాపూర్ మాణిక్ యాదవ్**



**పటాన్ చెరు, మే 28 (సిరి న్యూస్) :** వర్షాలు కురిసిన సమ యంలో పటేల్ గూడా కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని పిల్లలు వృద్ధులు అవసరమైతే తప్ప రోడ్లపైకి తీసుకురావ ద్దని బీఆర్ఎస్ యువ నేత ఐలాపూర్ మాణిక్ యాదవ్ కోరారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పటేల్ గూడా పరిధిలోని కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో విషయం తెలిసిన వెంటనే అక్కడికి చేరుకొని చర్యలను చేపట్టినారు. కాలనీ మొత్తాన్ని కలియతిరిగి కాలనీ ప్రజలతో సమస్యల పైన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో కాలనీ సమస్యలన్నీ పరిష్కరించబడతాయని తెలిపారు ఎల్లవేళలా కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. రాత్రి పగలు అని తేడా లేకుండా ఏ సమయంలోనైనా తన సహకారం ఉంటుందని తెలిపారు. కొంతమంది బడా నేతలు ఊర్లో వర్షం పడితే నీళ్లు రాకుండా పాలు వస్తాయా అని ఎద్దేవ చేశారన్నారు. ప్రతిదానికి కాలమే సమాధానం చెప్తుంది అన్నారు.

# అతివేగంగా ధాన్యం కొనుగోలు

- **ముగింపు దశలో కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు**
- **గతం కంటే వేగంగా రైతులకు చెల్లింపులు**
- **సన్నలకూ బోనస్**
- **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (సిరి న్యూస్) :** రబి సీజన్ కు ధాన్యం సేకరణ అతివేగంగా జరుగుతుందని, ముగింపు దశలో కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, గత కంటే జిల్లాలో రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయనీ, అదనంగా సన్నాళ్లకు బోనస్ కూడా వర్తింపజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 2022-2023 సంవత్సరంలో ఈ రోజు 28-5- 2023 నాటికి రబి సీజన్లో 78824.660 మెట్రిక్ టన్నుల దాన్యం సేకరించగా ,129 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయని, అందులో 12,913 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందన్నారు. అలాగే 2023-24 సంవత్సరంలో ఈరోజు 28-5-2024 నాటికి 10,0542.720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, 126 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయి అన్నారు. ఆ సంవత్సరంలో 14,776 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఈ సంవత్సరంలో గతం కంటే భిన్నంగా ఎక్కువ కొనుగోలు ఎక్కువ చెల్లింపులు అదనంగా సన్నాలకు బోనస్ అందించడం జరిగిందని 2024-2025 సంవత్సరం 28-5-2025 వ తేదీ నాటికి జిల్లాలో 12,1472.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 237 కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. అదనంగా సన్నాలకు బోనస్ గా 1.72 కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని తెలిపారు. 19,166 మంది రైతులకు లబ్ది చేకూరిందని ఎప్పటి వరకు ఇది జిల్లాలో అత్యధికం అని అన్నారు. గతం కంటే జిల్లాలో అత్యధిక ధాన్యం సేకరణ, రైతులకు చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో సన్నాలకు బోనస్ ఇవ్వలేదు.. ఇప్పుడు బోనస్ కూడా వెచ్చించారని ఇది రైతులకు శుభప్రదమని తెలిపారు.



# ఫలించిన ఎమ్మెల్యే కృషి



**పటాన్‌చెరువు, మే 28 (సిరి న్యూస్) :** మినీ ఇండియాగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం రూ. 200 కోట్ల నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పటాన్‌చెరులో ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఏర్పాటు కోసం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 993లో 25 ఎకరాలు కేటాయించాలని ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు కోసం రూ. 200 కోట్ల నిధులు కేటాయిస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక వసతులు అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటయ్యే రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా పేదమధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పాఠశాల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.




**Annexure**

(G.O.Rt.No.96, School Education (Trg) Dept., dt:27.05.2025.)

| Sl. No | Name of the Constituency and District | Estimate Value Rs. in Crores |
|---|---|---|
| 1. | Alair, Yadadri Bhongiri district | 200.00 |
| 2. | Aswaraopeta (ST), Bhadradri Kothagudem District | 200.00 |
| 3. | Banswada, Nizamabad District | 200.00 |
| 4. | Bhandrachalam (ST), Bhadradri Kothagudem district | 200.00 |
| 5. | Bhongir, Yadrari Bhongiril district | 200.00 |
| 6. | Devarakonda (ST), Nalgonda district | 200.00 |
| 7. | Ibrahimpatnam, Rangareddy district | 200.00 |
| 8. | Khanapur (ST), Nirmal District | 200.00 |
| 9. | Mahabubabad (ST), Mahabubabad district | 200.00 |
| 10. | Mahabubnagar, Mahabubnagar district | 200.00 |
| 11. | Miryalaguda, Nalgonda District | 200.00 |
| 12. | Palakurthi, Jangaon District | 200.00 |
| 13. | Parigi, vikarabad District | 200.00 |
| 14. | Patancheru, Sangareddy district | 200.00 |
| 15. | Rajendranagar, Rangareddy District | 200.00 |
| 16. | Serilingampally, Rangareddy district | [illegible] |
| 17. | Vemulawada, Rajanna Sircilla District | [illegible] |
| 18. | Wardhanapet (SC), Warngal District | [illegible] |
| 19. | Warangal West, Hanumakonda District | 200.00 |
| 20. | Yellareddy, Kamareddy District | 200.00 |
| | | 4,000.00 |

Dr.YOGITA RANA
SECRETARY TO GOVERNMENT



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

School Education Department – Administrative sanction for an amount of Rs.4,000.00 Crores (Rupees Four thousand Crores only) for construction of Young India Integrated Residential School (YIIRS) complex building in (20) Assembly constituencies - Orders – Issued.

SCHOOL EDUCATION (TRAINING) DEPARTMENT

G.O.Rt.No.96 Dated:27.05.2025.
Read the following:-

1. G.O.Rt.No.222, School Edn (Trg) Dept., dated: 21.11.2024.
2. G.O.Rt.No.4, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
3. G.O.Rt.No.5, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
4. G.O.Rt.No.6, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
5. G.O.Rt.No.08, School Education(Trg) Dept.,dated: 24.01.2025.
6. G.O.Rt.No.09, School Education (Trg) Dept.dated: 24.01.2025.
7. G.O.Rt.No.56, School Edn (Trg) Dept., dated: 08.03.2025
8. The Managing Director, TGEWIDC, Hyderabad, Lr.No.3029/T4/CE/TGEWIDC/Young India/Hyd/2025, Dt:11.03.2025.

ORDER:

In the circumstances reported in the references 8th read above and after careful examination of the proposal of the Managing Director, Telangana Education & Welfare Infrastructure Development Corporation, Hyderabad, Government hereby accord administrative sanction for an amount of Rs.4,000.00 crores (Rupees Four thousand crores only) i.e. Rs.200.00 Crores (Rupees Two Hundred Crores only) each for construction of Young India Integrated Residential School (YIIRS) complex building in (20) Assembly Constituencies, as annexed to this G.O.

2. The Managing Director, Telangana Education & Welfare Infrastructure Development Corporation, Hyderabad shall take necessary action accordingly.

3. This order issues with the concurrence of Finance (EBS.IV) Dept., vide their U.O.No.[illegible], dated:25.03.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To
The Managing Director, TGEWIDC, Hyderabad.
Copy to:
The Secretary, Telangana Residential Educational Institutions Society, Nampally, Hyderabad.
The Director of Treasuries and Accounts, Hyderabad.
The Director Works and Accounts, Hyderabad(w.e)
The Accountant General, Telangana, Hyderabad.
The PS to Secy. to Hon'ble CM/Deputy C.M.
The PS to CS.
The PS to Secy (Edu.).
All members of Management Committee.
The Finance (EBS.IV) Department.
SF/SC.

// FORWARDED BY ORDER //
SECTION OFFICER

Scanned with CamScanner



ప్రభుత్వ భూములు కబ్జాపై

# హెచ్‌ఆర్‌సీపీసీ ట్రస్ట్ ఫిర్యాదు

## ప్రభుత్వ భూములు పరిశీలించిన లోకాయుక్త డైరెక్టర్

**రామచంద్రాపురం, మే 28 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను లోకాయుక్త డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డాక్టర్ టి. వెంకట్ రావు బుధవారం పరిశీలించారు. సర్వే నంబర్ 1000 లోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయనే హెచ్‌ఆర్‌సీపీసీ ట్రస్ట్ ఫిర్యాదు నేపథ్యంలో లోకాయుక్త అధికారులు అమీన్‌పూర్‌లో పర్యటించారు. స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ 1000లోని భూములు, వాటి వివరాలను అందజేశారు. అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ముందుగానే నోటీసులు జారీ చేసిన లోకాయుక్త అధికారులు అన్ని ఆధారాలను సేకరించి సమీక్ష నిర్వహించారు. కాగా ఈ పర్యటనకు మున్సిపల్ అధికారులు దుమ్మా కొట్టడంపై లోకాయుక్త అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఓఐ వెంకట్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆక్రమణ స్థాయిని అంచనా వేసి అన్ని వివరాలను రాబడతామని, ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణల విషయంలో అధికారుల పాత్రపై ప్రత్యేక విచారణ చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లోకాయుక్త డిప్యూటీ డైరెక్టర్ ఎండీ ఇస్మాయిల్, తహసీల్దార్ వెంకటేష్, అడ్వకేట్ ఇంద్రజా ఠాకూర్, ఆర్ఐ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

- పటాన్‌చెరు డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**గుమ్మడిదల, మే 28 (సిరి న్యూస్) :** పంట సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పాటించాలని పటాన్ చెరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్ అనుకూలంగా పంటల సాగు చేయాలన్నారు. అప్పుడే రైతులు దిగుబడి సాధిస్తారని తెలిపారు. డాక్టర్ హేమలత మాట్లాడుతూ భూసార పరీక్షలు మరియు వాటి ప్రాముఖ్యత, ఎంత మోతాదులో ఎరువులు వాడాలో మరియు భూసారాన్ని సేంద్రీయ విధానంలో పెంచుతూ అధిక దిగుబడి ఎలా రాణించాలో శాస్త్రీయంగా రైతులకు వివరించారు. వరి పంటలలో కాంప్లెక్స్ ఎరువుల మోతాదు, పంటల మార్పిడి విధానాలు మరియు విత్తనాల లభ్యత వంటి పలు అంశాల మీద చర్చించారు. సుష్మిత మాట్లాడుతూ మొక్క జొన్నలలో కత్తెర పురుగు నివారణ చర్యలు మరియు విత్తన శుద్ధీకరణ గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ జానకి శ్రీనాథ్ మాట్లాడుతూ పంటల నుంచి వచ్చే పోషకాలు, సమగ్ర పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన మరియు మనం తీసుకునే ఆహారంలో ఎంత వరకు న్యూట్రిషన్లు ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌డీ విద్యార్థులు రాజ్ కుమార్, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణవి , గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

- డీలర్లు షాపు వద్ద ధరల పట్టికలను పెట్టాలి
- ఎస్సై శ్రీధర్ రెడ్డి



**హత్నూర, మే 28 (సిరి న్యూస్) :**కల్తీ (నకిలీ) విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని కఠినమైన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి ఫర్టిలైజర్ షాప్ యజమానులను హెచ్చరించారు. బుధవారం హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో చంద్రయ్య ఫర్టిలైజర్, అన్నపూర్ణ సీడ్స్, భవాని ఫర్టిలైజర్ తోపాటు పలు విత్తన డీలర్ల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, హత్నూర ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ముందుగా విత్తనాలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్ లో మండలంలోని రైతులందరికీ కావాల్సిన అన్నిరకాల పంటలకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని , డీలర్లు నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో అమ్మకూడదని సూచించారు. అదేవిధంగా రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద విత్తనాలను కొనుగోలు చేసి రసీదులు తీసుకోవాలని అన్నారు. డీలర్లు తమ షాపు వద్ద ధరల పట్టికలను ఏర్పాటు చేసుకోవాలని,అధిక ధరలకు అమ్మవద్దని, తప్పని సరిగా రసీదు ఇవ్వాలని, డీలర్ లు ఏమాత్రం నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని వివరించారు .

# నేడు విద్యుత్‌కు అంతరాయం

**గుమ్మడిదల, మే 28 (సిరి న్యూస్) :**దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11కేవి సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా బొంతపల్లి మరియు దొమడుగు పారిశ్రామిక వాడలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నట్లు గుమ్మడిదల ఏడిఈ దుర్గాప్రసాద్ తెలిపారు. పారిశ్రామిక వాడలోని ఫీడర్ల పై ఉన్న పరిశ్రమలు, అన్నారం, ప్రకృతి నివాస్ తోపాటు నల్లవల్లి , సోలక్ పల్లి, శివనగర్ సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా ఆయా గ్రామాలకు మరియు బొంతపల్లిలో కూడా ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగ దారులు, పారిశ్రామిక వేత్తలు సహకరించాలని వారు కోరారు.

# అందుబాటులో ఎరువులు, విత్తనాలు



- రైతులకు ఎరువుల విత్తనాలు, పరుగుమందులు అందేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- స్టాక్ రిజిస్టర్లు, ఎరువుల నిల్వల రిజిస్టర్‌ల పరిశీలన

**చేగుంట, మే 28 (సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్ లను, ఎరువుల నిలువల రిజిస్టర్ లను పరిశీలించారు.. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు,అందుబాటులో ఉన్నా యని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాలు, పురుగుమందులు, రైతులకు సకాలంలో అందేవిధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగా వ్యవసాయ ,పోలీస్ శాఖల, సమన్వయంతో, టాస్క్ ఫోర్స్, బృందాలను, ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్పైర్ డేట్ లోపు అమ్మాలని, నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు,పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా సూచించిన నాణ్యమైన పత్తి విత్తనాలు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట,విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించడం జరిగింది, అన్నారు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చ ర్యలు తీసుకోవాలని ఆదేశించారని సూచించారు. జిల్లావ్యాప్తంగా యూరియా 8,115 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 745 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2,738మెట్రిక్ టన్నులు, పొటాష్ 450మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 280మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 12326 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు, అగ్రో రైతుసేవా కేంద్రాలు, డిసిఎంఎస్,కేంద్రాలు, ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు , మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు



- గ్రామస్థాయి నుంచి కార్యకర్తలతో సమావేశాలు
- పార్టీని పటిష్ట పరిచేందుకు విశిష్ట కృషి

**పెద్దశంకరంపేట, మే 28 (సిరి న్యూస్) :** పెద్దశంకరంపేట మండలంలో కాంగ్రెస్ శ్రేణులు సంస్థాగత ఎన్నికల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్ఠ పరచడంలో భాగంగా కార్య కర్తలతో విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయిని మధు ఆధ్వర్యంలో నాయకులు దాచ సంగమేశ్వర సెట్, దానంపల్లి నారాయణ గౌడ్, ఆర్యన్ సంతోష్, విగ్రం సుభాష్ గౌడ్, మర్పల్లి సాయిలు, గంగారెడ్డి, మల్లొండ చంద్ర శేఖర్, తదితర నాయకులు ఈ సమావేశాల్లో పాల్గొంటూ కార్య కర్త లను పార్టీ వైపు మళ్లిస్తున్నారు. అన్ని గ్రామాల్లో పూర్తి స్థాయి కమిటీ లు వేస్తున్నారు. ఇందుకోసం గ్రామాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ స్థాయిలో పూర్తి కాగానే మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయనున్నారు. బుధవారం పెద్ద శంకరం పేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ కోసం అభిప్రాయ సేకరణ చేపట్టారు. పట్టణం నుండి మల్గొండ చంద్ర శేఖర్, గంగారెడ్డి ల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. స్థానిక కార్య కర్తల నుండి అభిప్రాయాలు సేకరించారు. పట్టణానికి చెందిన పున్నయ్య ముదిరాజ్, మంగలి యాదగిరి, మాణిక్యం ముదిరాజ్, మర్పల్లి సాయిలు, రాజేష్ అడ్వకేట్, ఉప్పరి సంగమేశ్వర్, బాను గౌడ్, తదితరులు హాజరై కమిటీ విషయంలో మండల స్థాయి నాయకుల కు తమ తమ అభిప్రాయాలు తెలియ జేశారు. తుది నిర్ణయం ఎం ఎల్ ఏ డాక్టర్ సంజీవ రెడ్డి ఫైనల్ చేస్తారని మండల అధ్యక్షులు రాయిని మధు సిరి న్యూస్ కు తెలిపారు.

# గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- పెద్దశంకరంపేట సీఎస్‌లో బీజేపీ నేతల ఫిర్యాదు



**పెద్దశంకరంపేట, మే 28 (సిరి న్యూస్):** గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్ లో మండల బీజేపీ నాయకులు బుధవారం ట్రైనీ ఎస్ఐ అరవింద్ తో పాటూ పోలీస్ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పేట మండల బీజేపీ పూర్వ అధ్యక్షులు కోణం విఠల్, మండల బీజేపీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ, ఎర్ర శ్రీహరి, సుభాష్, సురేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు పదో తరగతే పునాది

- మండల విద్యాధికారి వెంకటేశం



**పెద్దశంకరంపేట, మే 28 (సిరి న్యూస్) :** భవిష్యత్తులో మంచి ఉద్యోగం రావాలన్న జీవితంలో సెటిల్ అవ్వాలన్న విద్యార్థులకు పదో తరగతియే పునాదిగా ఉంటుందని పెద్ద శంకరం పేట మండల విద్యాధికారి డి వెంకటేశం అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పది పాసైన విద్యార్థులకు టీ సీ, బోనా ఫైడు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడారు. విదార్థులకు కెరీర్ పై అవగాహన కలిగించారు. ఈ కార్య క్రమంలో టీచర్లు సిద్ధి రాములు, దయానంద్, అనంత్ రాజ్ శర్మ, సత్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన మండల అధికారులు



**చిన్నశంకరంపేట్, మే 28 (సిరి న్యూస్) :**(మండలంలోని పలు విత్తన దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రణీత్, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు.. నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని రైతులకు బిల్లును తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు.. లైసెన్సు లేని నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్ట్



- ఎస్సై రంజిత్ రెడ్డి ఏడీఏ పుణ్యవతి

**కౌడిపల్లి, మే 28 (సిరి న్యూస్) :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి హెచ్చరించారు.. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఫర్టిలైజర్ షాపులను ఏడీఏ పుణ్యవతితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.. ఈసందర్భంగా రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు సకాలంలో నాణ్యమైె అందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నమని కౌడిపల్లి మండలంలో నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగా

వ్యవసాయ, పోలీస్ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల షురూ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్ పైరీ డేట్ లోపు అమ్మాలని, నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు. సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించడం జరిగింది అన్నారు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సూచించారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని స్వప్న ఉన్నారు.

# గోహత్యను అరికట్టాలి

- బజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు నాగ రాజు



**చేగుంట, మే 28 (సిరి న్యూస్) :** గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని బజరంగ్ దల్ మెదక్ జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో గోమాతలని కాపాడాలని,చెక్ పోస్ట్ లు కట్టుదిట్టాం చేయాలని చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్ కు, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నాగరాజు మాట్లాడుతూ.. బక్రీద్ సందర్భంగా గోవద చట్టం పకడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరారు , ఆయన వెంట రాష్ట్ర ఓబిసి సెల్ మెంబర్ కర్ణం గణేష్ రవికుమార్,దుబ్బాక అసెంబ్లీ కోకన్వీనర్ గోవింద్, విశ్వహిందూ ఖండ ప్రముఖ సోమా సురేష్, మాజీ మండల అధ్యక్షులు భూపాల్, సోషల్ మీడియా ఇంచార్జ్ నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా,హరిశంకర్ పాల్గొన్నారు.

# 31 సంవత్సరాలకు కలిసిన మిత్రులు



- 1993 - 94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- ఉపాధ్యాయులను సన్మానించి గత అనుభవాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు

**కొల్చారం, మే 28 (సిరి న్యూస్) :**వాళ్లంతా 31 సంవత్సరాల క్రితం రంగంపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు.. 31 సంవత్సరాల తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం మండలంలోని ఘనపూర్ ప్రాజెక్టు సమీపంలో ఉన్న సాయి దుర్గా ఫంక్షన్ హాల్ లో రంగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన 1993-94 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గత అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు. పాఠశాలలో పాము గడిపిన మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 31 సంవత్సరాల తర్వాత వివిధ రంగాలలో ఎక్కడెక్కడ స్థిరపడిన వారంతా కలిసి పండుగ వాతావరణం లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు ఎం.వెంకటేశం, వెంకట్ రెడ్డి, రామచందర్,, శ్రీనివాస్, ముల్లెల రమేష్, దుర్గం నర్సింలు, వై శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, ఆంజనేయులు, లింగం, నాగేష్, నారా గౌడ్, లక్ష్మీనారాయణ తదితరు పాల్గొన్నారు..

# మెదక్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి ఎన్నిక

- అధ్యక్షుడిగా తిరుపతి రెడ్డి
- ఉపాధ్యక్షుడుగా మంగళి సంతోష్





**మెదక్ రూరల్, మే 28 (సిరి న్యూస్) :** మెదక్ మండల పరిధిలోని కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడిగా ఎడ్ల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడుగా మంగళి సంతోష్ ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల నాగరాజు, కార్యదర్శిగా కొంపల్లి రాజు, సలహాదారుగా మహేందర్ రెడ్డి కోశాధికారిగా మంద వీరారెడ్డి కార్యవర్గ సభ్యులుగా పురుషోత్తం, తూర్పు మహేష్, రమేష్, సాలయ్య, కిష్టయ్య దూదేకుల మహమూద్,శ్రీధర్ చందులను ర్యాలమడుగు కాంగ్రెస్ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మహానాడు కార్యక్రమంలో కొల్చారం మండల నాయకులు

**కొల్చారం, మే 28 (సిరి న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కడప పట్టణంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చెందిన సీనియర్ నాయకులు తరలివెళ్లారు.. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నాయకత్వం తెలంగాణలోని ఉండాలని తెలుగుదేశం పార్టీ తెలంగాణలో సత్తా ఉన్న పార్టీ అని 1982లో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలంగాణలో తాజా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో హైదరాబాదులో హైటెక్ సిటీని నిర్మించి దేశంలోని హైదరాబాదు నుండి నెంబర్ వన్ నిరూపించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో టిడిపి కార్యకర్తలు నాయకులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని పార్టీ ప్రభావం తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన ఫలితాల లభిస్తాయని పార్లమెంట్ మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం గౌడ్ పార్లమెంట్ అధ్యక్షులు ఇల్లందు రమేష్ సీనియర్ నాయకులు అంశానిపల్లి గ్రామానికి చెందిన రామస్వామి గౌడ్ పాల్గొన్నారు



# కుక్కని తప్పించబోయి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, మే 28 (సిరి న్యూస్) :** ప్రమాదవశాత్తు కుక్కను తప్పించబోయి వ్యక్తి మృతి చెందిన ఘటన మిర్జాపల్లితండాలో చోటు చేసుకుంది. ఘటన వివరాలు మృతుడు కాట్రోత్ రాజు వయస్సు 45 సంవత్సరాలు మిర్జాపల్లి రైల్వే స్టేషన్ లో నివాసం ఉంటున్నాడు. ఈరోజు సాయంత్రం 6 గంటలకు సొంత గ్రామం మిర్జాపల్లి తండాకు తన టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తుండగా మిర్జాపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ దగ్గర తన వాహనానికి కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి పక్కనే ఉన్న రైల్వే హైట్ గేజ్ కు గుద్దుకోవడంతో తలకు తీవ్ర గాయం కాగా అక్కడిక్కడే మరణించాడు.మృతుడికి ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. భార్య చాంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని రామాయంపేట అస్పత్రికి తరలించామని ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

# విగ్రహ ప్రాణప్రతిష్టకు మెదక్ జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం



- గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్

**శివంపేట్, మే 28 (సిరి న్యూస్) :** గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ గూడూర్ గ్రామం శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణలో మొట్టమొదటిసారిగా నిర్మించిన జగద్గురు దత్తాత్రేయ మహాస్వామి కలియుగ అవతార్ల మరియు గురుపరంపర అద్భుత దేవాలయము ఆది వృక్షాల సహిత పంచవటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జూన్ 3 నుండి 5 వరకు జరిగే దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ లకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున ఫౌండర్ చైర్మన్ జి శివకుమార్ గౌడ్ గౌరవ సభ్యులు జి శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి కలిసి ఆహ్వానించడం జరిగినది కలెక్టర్ స్పందిస్తూ తప్పకుండా జూన్ 5 నాడు జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వస్తావని తెలియజేశారు..

# రాష్ట్రానికే ఆదర్శంగా రుద్రారం పాఠశాల



- రూ. 16 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నూతన భవనం, మౌలిక వసతులు
- కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్య
- పటాన్‌చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరువు, మే 28 (సిరి న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలోనే రుద్రారం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలను రూ. 17 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దబోతున్నట్లు పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఎంవైకే లాటిక్రేట్ సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాల నిర్మాణ ప్లాన్, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రుద్రారం గ్రామ పరిధి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ పాఠశాల భవనాలను ఆధునిక సాంకేతికతో నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఎంవైకే. లాటిక్రేట్ పరిశ్రమ సహకారంతో రూ. 16కోట్ల అంచనా వ్యయంతో ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థ కృతిక ద్వారా ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉన్న మూడు ఎకరాల 34 గుంటల స్థలంలో 43,378 చదరపు అడుగుల విస్తీర్ణంతో 15 తరగతి గదులు, మండల పరిషత్ పాఠశాలను ఒక ఎకరా 23 గుంటల స్థలంలో 26,586 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 తరగతి గదులు నిర్మించబోతున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ కోర్టులను నిర్మించబోతున్నట్లు పెట్టడం, గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎందుకు గ్రామంలోని తల్లి దండ్రులు పాఠశాల బృందానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. త్వరితగతిన పాఠశాల నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీటీసీలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, ఎంవైకే లాటిక్రేట్ సంస్థ ప్రతినిధి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# పిట్టకాళ్ల ఆకులో మీర్గం పురుగులు

**నారాయణఖేడ్, మే 27 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి గ్రామంలో బుధవారం పిట్టకాళ్ళ ఆకులో ప్రత్యక్షమైన మీర్గం పురుగులు ఒక ఏరియాలో (కుంకుమ పురుగులు) అని కూడా పిలుస్తారు. ఈ పిట్టకాళ్ల ఆకుల్లో ఈ మార్గం పురుగులు కనపడితే భారీ వర్షాలు కురుస్తాయని రైతులు చెబుతున్నారు. పిట్టకాళ్ల ఆకు కూడా కొన్ని ఆయుర్వేదిక మందుల్లో వాడతారని చిన్నపిల్లలకు పొగ వేయడానికి పనికి వస్తుందని రైతులు చెప్తున్నారు. మార్గశిర మాసం ఇంకా 10 రోజులు ఉందనగానే ముందే కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్న మీర్గం పురుగులు ఇవి ముందే కనబడటంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ఇవి ఎన్ని ఎక్కువ కనపడితే అంత వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండుతాయని రైతుల నమ్మకం.



# రూ. 60 లక్షలతో అదనపు తరగతి గదులు

- ముత్తంగి పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్‌చెరువు, మే 28 (సిరి న్యూస్) :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ. 60 లక్షల నిధులతో నాలుగు అదనపు తరగతి గదులు నిర్మించబోతున్నట్లు పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ముత్తంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో గల గదులు శిథిలావస్థకు చేరుకోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు గతంలో తమ దృష్టికి తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. అమెరికాకు చెందిన మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రూ. 60 లక్షలతో తరగతి గదులు నిర్మించేందుకు ముందుకొచ్చారని ఆయన తెలిపారు. రాబోయే కొద్దిరోజుల్లోనే పనులు ప్రారంభించి.. తరగతి గదులను అందుబాటులోకి తీసుకొని వస్తామని చెప్పారు. గదుల నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నరసింహారావు, మేరాజ్ ఖాన్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శారద, సి ఆర్ పి శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడిని అలవర్చుకోవాలి

- ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి



**గుమ్మడిదల, మే 28 (సిరి న్యూస్) :** ప్రతి సీజన్‌లో పంట మార్పిడి తప్పనిసరిగా రైతులు అలవర్చుకోవాలని తరచూ ఒకే రకమైన పంట సాగు చేయడంతో దిగుబడి తగ్గుతుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. పల్లవి రైతులకు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన గుమ్మడిదలలోని రైతు వేదిక వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ... ప్రతి సీజన్‌లో పంటల మార్పు చేయడం వల్ల సాగు దిగుబడి అధికంగా వస్తుందని తెలిపారు. తరచూ ఒకే రకమైన పంటలను సాగు చేయడంతో దిగుబడి తగ్గుతుందన్నారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేసుకున్నట్లయితే దిగుబడి కూడా పెరుగుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ... రైతులు వరి పంట సాగులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పచ్చి రొట్టె ఎరువులు అయినా జనుము, జీలుగా వాడడం వల్ల వచ్చే దిగుబడికి ఎన్నో రకాల లాభాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిత, వ్యవసాయ విద్యాలయం విద్యార్థులు మహేష్, కృష్ణవేణి పాల్గొన్నారు.